క్లుప్తంగా

ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వానం


ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని దామరంచ గ్రామంలో రేణుకాఎల్లమ్మ జమదగ్ని ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు సోమవారం ప్రారంభం కాగా జూన్ 4వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొనాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో కొడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మదేవి ఆలయ అభివృద్ధికి కృషి


సమావేశంలో ఆలయ పాలకవర్గ సభ్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): నల్ల పోచమ్మదేవి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లపోమ్మదేవి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్‌రూంలు, మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. స్థలభావంతో భక్తులకు ఇబ్బందులు తప్పడంలేదన్నారు. స్థలం సేకరణతో పాటు కార్యాలయం గది, షెడ్స్ నిర్మాణం, ఇతర సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. కార్యక్రమంలో ఈఓ మోహన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ పూజారి శివ్వప్ప, ధర్మకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీపై జనుము బస్తాలు


జనుము బస్తాలు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్

శివ్వంపేట(నర్సాపూర్): సబ్సిడీపై జనుము బస్తాలు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో సబ్సిడీ జనుము విత్తనాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 కిలోల జనుము బస్తా ధర 3,500 కాగా 65 శాతం సబ్సిడీపై రూ.1225లకు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ మధు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల సాయం


చిన్నారులకు నగదును అందజేస్తున్న మృతుడి స్నేహితులు

రామాయంపేట(మెదక్): తమ సహచరుడు అకాల మరణం పొందగా స్నేహితులు అతడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని కాట్రియాల గ్రామానికి చెందిన గట్టగారి సిద్దరాములు గతేడాది గుండెపోటుతో మృతి చెందాడు. 1997–98 బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు రూ.23500 నగదును సోమవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. దీనస్థితిలో ఉన్న సిద్దరాంలు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వైభవంగా ప్రతిష్ఠోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

వర్గల్(గజ్వేల్): స్వయంభూ శంభులింగేశ్వరాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానాచార్యులు వీరభద్రయ్య పరివారం వైదిక నిర్వహణలో ఉదయం కార్యసిద్ధి సంకల్పం, గణపతి పూజ, రక్షాబంధనం, ప్రతిష్ఠోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండలం, అగ్నిప్రతిష్ఠ, పంచగవ్యాధి క్షీరాదివాసం, జలాధివాసం, గణపతి, నవగ్రహ మూల మంత్ర హోమాది క్రతువులు కొనసాగాయి. సర్పంచ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ఆదర్శ’లో ఇంటర్మీడియట్ ప్రవేశాలు


టేక్మాల్ మోడల్ స్కూల్

- దరఖాస్తుకు ఈ నెల 30 వరకు గడువు
- ఒక్కో పాఠశాలలో 160 సీట్లు

టేక్మాల్(మెదక్): గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంటర్మీడియట్ ఆంగ్ల మాధ్యమంలో చవువాలనుకునే వారికి ఆదర్శ పాఠశాల ఓ వరంగా మారింది. 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్‌లో ప్రవేశాలకు ఈ నెల16 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ వెలువడింది. పదో తరగతిలో ఉత్తీర్ణులైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే ప్రవేశానికి అర్హులు.

ఒక్కో గ్రూపులో 40 సీట్లు

మోడల్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులుండగా ఒక్కోదానిలో 40 సీట్ల చొప్పున 160 సీట్లు కేటాయించారు. రిజర్వేషన్ల వారీగా సీట్లను కేటాయింపు జరుగుతుంది. గతంలో ఉత్తమ రిజల్ట్ పొంది జిల్లాలో మంచి స్థానంలో నిలిచారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ఇంటర్ విద్యతో పాటు ఎంసెట్, నీట్, సీఏ సీపీటీ కోచింగ్ ఇస్తారు. వివిధ ఉన్నతస్థాయి చదువులకు మార్గదర్శనం చేస్తారు. అదేవిధంగా విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేస్తారు. ఆసక్తి ఉన్నవారు అడ్మిషన్ పొందేందుకు ఇంటర్నెట్ లేదా మీ-సేవ, ఈ-సేవ సెంటర్లలో www.tsmodelschools.comలో దరఖాస్తు చేసుకోవాలి.

100 మందికి హాస్టల్ సౌకర్యం

ఆదర్శ పాఠశాలల్లో బాలికలకు హాస్టల్ వసతి ఉంది. పూర్తిస్థాయి భవన నిర్మాణాలు, మౌలిక వసతులు కల్పిస్తున్నారు. 9, 10 తరగతులతో పాటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలికలకు 100 మందికే అవకాశం ఉంది. హాస్టల్‌కు కనీసం మూడు కిలోమీటర్ల నుంచి ఆపై దూరంగా ఉండేవారు. మాత్రమే వసతి గృహంలో ప్రవేశానికి అర్హులు.

ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి



మా పాఠశాలలో చదివే విద్యార్థులకు జిల్లాలోని అన్ని పాఠశాలలకంటే మంచి ఫలితాలు వస్తున్నాయి. మోడల్ స్కూళ్లలో నాణ్యమైన విద్య అందుతోంది. ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సుల్లో మెరిట్‌న్ బట్టి ప్రవేశాలు పొందవచ్చు. ఈ నెల 25వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఎటువంటి ఫీజు లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

డాక్టర్ కరుణాకర్‌రెడ్డి,
ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, టేక్మాల్

రాష్ట్రావతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ: రాష్ట్రావతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తెలిపారు. సోమవారం మెదక్ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ నర్వ లక్ష్మీనారాయణ తన వార్డు సంబంధించిన గ్రేవ్‌యార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. తమ వార్డులో శానిటేషన్, విద్యుత్ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని 17వ వార్డు కౌన్సిలర్ రాజలింగం తెలిపారు. 24వ వార్డు కౌన్సిలర్ చోళ మేఘమాల మాట్లాడుతూ స్థానిక భవాని ఆలయం వద్ద విద్యుత్ సమస్య, శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. 11వ వార్డు కౌన్సిలర్ సమీయొద్దీన్ మాట్లాడుతూ వార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, హరితహారం మొక్కలు తదితర సమస్యలు వివరించారు. 19వ వార్డు కౌన్సిలర్ వంజరి జయరాజ్ మాట్లాడుతూ వార్డులో ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు కొర్వి వేదవతి, మేడి కల్యాణి, సులోచన, దొంతిలక్ష్మి, ఆరేళ్ల గాయత్రి, బట్టి లలిత, మాడిశెట్టి చందన, బొద్దుల రుక్మిణి, గోదల మానస, భీమరి కిశోర్, ఆంజనేయులు, వసంత్‌రాజ్, ఆవారి శేఖర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జానకీరాంసాగర్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అధిక మోతాదులో రసాయనాలు వినియోగించొద్దు


రైతులతో ప్రమాణం చేయిస్తున్న అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): వ్యవసాయానికి అధిక మోతాదులో రసాయనాల వినియోగించొద్దని సీనియర్ సైంటిస్ట్ నత్నాయిపల్లి డాక్టర్ శోభ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చండూర్ గ్రామ శివారులో వరిగడ్డి తగలబెడుతున్న రైతులను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిగపురుగు నివారణకు నారుమడిలో సరైనటువంటి యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. గడ్డి తగలబెట్టడం మూలంగా నేలలో ఉన్న సేంద్రీయ కర్బనం తలబడి, నేలలోని సూక్ష్మవ్యవస్థ నాశనం అవుతుందని తెలిపారు. వరి కోతల అనంతరం మిగిలిన గడ్డి, వ్యర్థాలకు నిప్పు పెట్టకుండా వాటిని నేలలోనే మురిగేలా ఉంచాలన్నారు. చెల్క నేలల్లో గడ్డి తగలబెట్టకున్నా ఏం కాదన్నారు. రాగడి నేలల్లో మాత్రం మురుగనివ్వాలని సూచించారు. అనంతరం వరిగడ్డి తగలబెట్టబోమని రైతులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో రైతులు మల్లేశం, నర్సింలు, నారాయణ, భూపాల్, గురుమూర్తి, పాల్గొన్నారు.

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న సీఐ షేక్‌లాల్ మధార్

కౌడిపల్లి(నర్సాపూర్): రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ సీఐ షేక్‌లాల్ మధార్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల 765డీ జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణమన్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వేగం కన్నా గమ్యస్థానం ముఖ్యమన్నారు. ఆదివారం రోజు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నర్సాపూర్ నుంచి కౌడిపల్లి వరకు 14 ప్రమాదకర స్థలాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు రహదారిపై పలు చోట్ల స్పీడ్ కంట్రోల్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. వాహనాల తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జగదాంబ ఉత్సవాలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి టౌర్య తండాలో జగదాంబ సేవాలాల్ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పూసల సామాజికవర్గాన్ని ఎంబీసీలో చేర్చాలి


మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సురేష్‌కుమార్

మనోహరాబాద్(తూప్రాన్): అన్ని రంగాల్లో వెనుకబడిన పూసల సామాజికవర్గాన్ని ఎంబీసీలో చేర్చాలని రాష్ట్ర పూసల యూత్ సంఘం అధ్యక్షుడు కోనేరు సురేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


కంటి పరీక్షలు పరిశీలిస్తున్న ఎంపీపీ వినోదరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మండల పరిధి పాంబండ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ శివులు, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్, డీలర్ రాజశేఖర్‌గౌడ్, మన్నే శ్రీకాంత్ పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర, సర్పంచ్ అంకం యాదగిరి అన్నారు. మండల పరిధిలోని రాందాస్‌గూడ గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారికి కంటివెలుగు పథకం వరం వంటిందన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు సృజన, కార్యదర్శి నాగేష్, నాయకులు బాబురావు, విఠల్, పోచయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వీధి కుక్కల సంచారం



మెదక్ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో వీధి కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. కలెక్టరేట్‌కు వివిధ పనులపై వచ్చే ప్రజలు వీధి కుక్కలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల సంచారాన్ని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.


వీఓఏల ముందస్తు అరెస్ట్

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల కేంద్రంలో నుంచి ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న ధర్నాకు వెళ్తున్న వీవోఏలను సోమవారం పోలీసులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వీఏలు మాట్లాడుతూ తమను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శిరేణుక, కోశాధికారి సునీత, వీఓఏలు రామలక్ష్మి, పద్మ, మంజుల, మంగ, రజిత, కవిత, శ్యామల, సుజాత పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆందోళన చేస్తున్న వీఓఏలను చిన్నశంకరంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సోమవారం మండలంలోని వీఓఏలు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు తరలివెళ్లేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 43 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని వీఓఏలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీఓఏలు నాగరాజు, శేఖర్, యాదగిరి, నాగాగౌడ్, ఆంజనేయులు, లవణ్య, మాధవి, చైతన్య, హేమలత, నాగమణి, నాగరాజు పాల్గొన్నారు.


చిన్నశంకరంపేటలో అరెస్టయిన వీఓఏలు

వైభవంగా బీరప్ప కామరాతిల కల్యాణం


బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

పాపన్నపేట(మెదక్): వండల పరిధిలోని పాత లింగాయపల్లిలో సోమవారం బీరప్ప కామరాతిల కళ్యాణం కనులపండవగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చీకోడ్ సొసైటీ చైర్మన్ సిద్ధశెట్టి దత్తు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ రాణి, ఉప సర్పంచ్ అంజయ్య, తిరుపతిరెడ్డి,పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు


దీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనకు రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు సోమవారం నాటికి 64వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ప్రకటించేవరకు తమ ఆందోళన విరమించబోమన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు వినయ్‌సాగర్, పోచమ్మల అశ్విని పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వెల్దుర్తి(తూప్రాన్): మండల పరిధిలోని మాసాయిపేట ఉన్నత పాఠశాల ఆవరణలో భవన నిర్మాణ రంగ కార్మికులకు సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవులు తెలిపారు. శిబిరం మంగళవారం కూడా కొనసాగనుందని వైద్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోటమ్మ జాతర ప్రారంభం

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని బూర్గుపల్లి కోటమ్మ జాతర సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంగళవారం బోనాలతో పాటు బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పుస్తె మెట్టెలు అందజేత

రామాయంపేట(మెదక్): మండలంలోని దంతేపల్లిలో నిరుపేద యువతి వివాహానికిగాను మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ తరపున సోమవారం పుస్తె మెట్టెలు అందజేశారు. గ్రామంలో నిరుపేద స్థితిలో ఉన్న వారినికఆదుకుంటామని వారు ప్రకటించారు. ఆర్గనైజేషన్ ప్రతినిధులు బన్సి రాథోడ్, పాండు, శ్రీనునాయక్, శ్యాంరాజ్, సాయి పాల్గొన్నారు.

రైతులకు మద్దతుగా బీజేపీ ధర్నా


రాస్తారోకో చేస్తున్న నాయకులు

కొల్చారం(నర్సాపూర్): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడికక్కడ ధాన్యం పేరుకుపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించకపోవడంపై సోమవారం కొల్చారంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా మెదక్–నర్సాపూర్ జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ సిబ్బందితో చేరుకుని రాస్తారోకోను విరమించాలని కోరగా పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో రాస్తారోకో చేస్తున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో చాలా ధాన్యం పేరుకుపోయిందన్నారు. దీంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. తాలు పేరుతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని అధిక తూకం వేస్తూ రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

పందిరి సాగుకు సబ్సిడీ


చెక్కు అందజేస్తున్న సర్పంచ్

మనోహరాబాద్(తూప్రాన్): రైతులు పందిరి సాగుతో అధిక లాభాలు పొందవచ్చని సర్పంచ్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని గౌతోజీగూడెంలో గ్రామానికి చెందిన రైతు కర్రె నర్సింలుకు కూరగాయల తీగ పందిరి సాగు చేస్తుండటంతో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో సబ్సిడీగా వచ్చిన రూ 81,750 చెక్కును గ్రామ పంచాయతీ వద్ద అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేణకుమార్, కార్యదర్శి నందిని, నాయకులు ముత్యాలు, నర్సింలు పాల్గొన్నారు.

ఎల్లమ్మదేవి ఆలయంలో సునీతారెడ్డి పూజలు


ఎల్లమ్మదేవి ఉత్సవాల్లో సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్‌లోగ రేణుకా ఎల్లమ్మదేవి ఆలయ ఉత్సవాలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం యజ్ఞం నిర్విహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీన్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు ఎల్లం, గ్రామస్తులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, యాదాగౌడ్, గంగయ్య, సత్యానారాయణగౌడ్, కుత్‌బొద్దిన్ పాల్గొన్నారు.

ఆలయంలో హుండీ ధ్వంసం

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలోని గౌడ సంఘం రేణుకాఎల్లమ్మదేవి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు. ఆలయ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయ కమిటీ సభ్యులు రోజు మాదిరిగా ఆదివారం పూజలు చేసి రాత్రి గుడికి తాళం వేసి వెళ్లారు. సోమవారం ఉదయం ఆలయానికి వెళ్లిచూడగా హుండీ ధ్వంసం చేసి అందులో నగదును చోరీ చేశారు. దీంతో పాటు ప్రధాన ఆలయం డోర్ తాళం ధ్వంసం చేశారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా టీపీటీఎఫ్ అవతరణ దినోత్సవం


ప్రశాంత్‌నగర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

దుబ్బాక: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అవతరణ దినోత్సవాన్ని సోమవారం దుబ్బాక పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో రాజమౌళి పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందుటుందన్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ భవన్‌లో జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి, రాములు, తిరుపతిరెడ్డి, జమీర్, పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.